BHARATH SAMACHAR DIGITAL

7, నవంబర్ 2025, శుక్రవారం

భారత్ సమాచార్

# కోతులతో భయం భయం.. గొరిల్ల రూపంతో కోతుల బెడదకు చెక్



**భారత్ సమాచార్, మెదక్ జిల్లా:** నర్సాపూర్ మున్సిపాలిటీలోని 6, 7వ వార్డులలో విపరీతమైన కోతుల సమస్య వలన కాలనీ వాసులు అందరు తమ సమస్యను నర్సాపూర్ పట్టణ బల్దియా మాజీ ఉపాధ్యక్షులు నయీమొద్దీన్ దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన సమస్యను పరిష్కరించడానికి కోతులను తరామడానికి గొరిల్ల మాస్క్ తెప్పించి 6వ 7వ వార్డు వీధుల్లో శుక్రవారం రోజు ఉదయం నుండి రెండు వార్డుల్లో ని తీవ్ర కోతుల బెడద వున్న వీధుల్లో మాస్క్ ధరించిన వ్యక్తిని తీసుకొని తిరిగారు. కోతులు పట్టణం దాటి చెరువు వైపు కు పరుగులు తీశాయి. సమస్య తీరిందని కాలనీ వాసులు నయీం ఉద్దీన్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ బీఆర్ఎస్ శ్రేణులు సత్యం గౌడ్ ,పంబల్ల రాంచందర్,మోహిస్,తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని కథనాలు:

మెదక్ జిల్లాలో విద్యుత్ సమస్యలపై 102 ఫిర్యాదులు

© 2025 Bharath Samachar